ప్రశాంతంగా గ్రూప్‌–3

• 15 కేంద్రాల్లో పకడ్బందీగా పరీక్షల నిర్వహణ • బందోబస్తు నిర్వహించిన పోలీసులు



బేగంపేట మహిళా డిగ్రీ కళాశాల పరీక్షా కేంద్రం వద్ద పోలీసులు



అభ్యర్థులకు ఆల్‌ ది బెస్ట్‌ చెబుతున్న నార్త్‌ జోన్‌ ట్రాఫిక్‌ ఏసీపీ శంకర్‌రాజు

సనత్‌నగర్‌: నార్త్‌జోన్‌ పరిధిలో గ్రూప్‌–3 పరీక్షలు ఆదివారం ప్రశాంతంగా జరిగాయి. మొత్తం 15 కేంద్రాల్లో ఈ పరీక్షలు జరగగా బేగంపేట పోలీ స్‌స్టేషన్‌ పరిధిలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళా శాల, పీజీ కళాశాలల్లో జరిగాయి. ఉదయం 10 నుంచి 12.30గంటల వరకు, మధ్యాహ్నం 3 నుం చి 5.30 వరకు రెండు సెషన్లలో జరిగాయి. పరీక్షా సమయానికి అరగంట ముందుగానే ఉదయం 9.30 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 గంటల వరకు మాత్రమే కేంద్రంలోకి అనుమతించారు. సమయం మించి ఐదుగురు అభ్యర్థులు మహిళా డిగ్రీ కళాశాలకు చేరుకోగా వారిని అనుమతించ లేదు.అక్కడి పోలీసు సిబ్బందిని బతిమాలినా నిబంధనల మేరకు పంపించేందుకు కుదరదని వారు చెప్పడంతో కన్నీళ్ల పర్యంతమయ్యారు. చివ రకు చేసేదేమీ లేక వెనుదిరిగారు. సోమవారం కూడా గ్రూప్‌–3 పరీక్షలు జరగనున్నాయి. పోలీ సులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. అలాగే నార్త్‌జోన్‌ ట్రాఫిక్‌ ఏసీపీ శంకర్‌రాజు పర్యవేక్షణలో సిబ్బంది ఓ వైపు ట్రాఫిక్‌ క్లియర్‌ చేయడంతో పాటు మరోవైపు పరీక్షా కేంద్రంలో బందోబస్తు నిర్వహించారు.అభ్యర్థులకు ఆల్‌ ది బెస్ట్‌ చెబుతూ సిబ్బంది ప్లకార్డులు ప్రదర్శించారు. అలాగే అభ్య ర్థులను తనిఖీ చేసి లోపలికి అనుమతించారు.

నేడు విద్యుత్‌ ఉండని ప్రాంతాలు

రాంగోపాల్‌పేట్‌: ఫీడర్ల మరమ్మతుల కారణంగా ఈనెల 18న కిమ్స్‌ సబ్‌స్టేషన్‌ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో విద్యుత్‌ సరఫ రాలో అంతరాయం ఉంటుందని సీబీడీ ప్యారడైజ్‌ డివిజన్‌ ఏడీఈ ఆదినారాయణ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కృష్ణానగర్‌ ఫీడర్‌ పరిధిలోని కృష్ణానగర్‌, బాపూబాగ్‌, గ్రీన్‌గేట్‌, హరినివాస్‌, హను మాన్‌ ఆలయ ప్రాంతాలు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు కృష్ణానగర్‌, సిద్ధి వినాయక, పీజీరోడ్‌, ఫుడ్‌ వరల్డ్‌, మారుతీ కన్‌స్ట్రక్షన్‌, పోచంపల్లి ఎదురుగా, ఎయిర్‌లైన్స్‌ టవర్స్‌, పీజీరోడ్‌, సయిద్‌ అబ్దుల్లా ప్రాంతాల్లో విద్యుత్‌ సరఫరా ఉండదని వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

కుందన్‌బాగ్‌, బేగంపేట్‌ సబ్‌స్టేషన్ల పరిధిలో..

సనత్‌నగర్‌: కుందన్‌బాగ్‌, బేగంపేట్‌ సబ్‌స్టేషన్ల పరిధిలోని ఫీడర్‌ లైన్ల మరమ్మతుల కారణంగా సోమవారం పలు ప్రాంతాల్లో కరెం ట్‌ సరఫరా ఉండదని గ్రీన్‌ల్యాండ్స్‌ ఏడీఈ చరణ్‌సింగ్‌ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు మెథడిస్ట్‌కాలనీ, రైల్వే ట్రాక్‌, సెయింట్‌ ఫ్రాన్సిస్‌ కాలేజ్‌, రాక్‌ గార్డెన్‌ పార్క్‌, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు గ్రీన్‌పార్క్‌ హోటల్‌, డాక్టర్‌ రెడ్డీస్‌ ల్యాబ్‌ ప్రాం తాల్లో విద్యుత్‌ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

సీఎంకు ప్రత్యేక ధన్యవాదాలు

కంటోన్మెంట్‌: రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్‌పర్సన్‌గా తనను నియమించడంపై గుమ్మడి వెన్నెల గద్దర్‌ ఆదివారం ఓ ప్రకట నలో సీఎం రేవంత్‌ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తన తండ్రి గద్దర్‌ ఆశయ సాధనకు అనుగుణంగా, రాష్ట్రంలోని కళాకా రులకు తగిన సేవలు అందిస్తానని పేర్కొన్నారు. సీఎం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పనిచేస్తానని తెలిపారు. ముఖ్యంగా కంటోన్మెంట్‌ ప్రజల సమస్యల పరిష్కారానికి ముం దుంటానని పేర్కొన్నారు. తనకు రాష్ట్ర ప్రభుత్వంలో సముచిత స్థానం దక్కడంలో సహకరించిన కాంగ్రెస్‌ పెద్దలు, మంత్రులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నానని పేర్కొన్నారు.

వట్టిపల్లి మాస్టార్‌కి ఘన నివాళి



నివాళులర్పిస్తున్న విద్యా సంస్థల ప్రతినిధులు, పూర్వ విద్యార్థులు

చిలకలగూడ: అమరావతి విద్యాసంస్థల వ్యవస్థాపక అధ్యక్షుడు వట్టిపల్లి కోటేశ్వరరెడ్డి వర్ధంతి వేడుకలను ఆదివారం నిర్వహిం చారు. సీతాఫల్‌మండి చౌరస్తాలోని ఆయన విగ్రహానికి పూలమా లలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లా డుతూ వట్టిపల్లి తన విద్యాసంస్థల ద్వారా నిరుపేద విద్యార్థులకు అందించిన సేవలు అభినందనీయమన్నారు. కోటిరెడ్డి మాస్టా రుతో తమకు ఉన్న అనుబంధాన్ని పలువురు పూర్వ విద్యార్థులు గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో అమరావతి విద్యాసంస్థల ప్రతినిధులు ప్రశాంత్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, ప్రసన్న లక్ష్మి, వీణారెడ్డి, కవితారెడ్డి, దశరథ్‌, అధ్యాపకులు, పూర్వవిద్యా ర్థులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్‌ నేతల సంబురాలు సిగ్గుచేటు'



మాట్లాడుతున్న బీజేపీ నేత టీఎన్‌ వంశ తిలక్‌

కంటోన్మెంట్‌: రాష్ట్ర ప్రభుత్వం కంటోన్మెంట్‌కు ఇవ్వాల్సిన పరి హారం సొమ్ము విషయంలోనూ కాంగ్రెస్‌ నేతలు సంబురాలు చేసుకోవడం సిగ్గుచేటని నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి డాక్టర్‌ టీఎన్‌ వంశ తిలక్‌ అన్నారు. పార్టీ నాయకులతో కలిసి ఆదివారం మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కంటోన్మెంట్‌కు రూ.5 కోట్లు కేటా యించినట్లు గతంలో చెప్పిన ఎమ్మెల్యే శ్రీగణేశ్‌, ఆ నిధుల జాడేదో తెలపాలని డిమాండ్‌ చేశారు. ఏడాదిగా కంటోన్మెంట్‌కు ఒక్క రూపాయి కూడా కేటాయించలేదన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే కం టోన్మెంట్‌ అభివృద్ధికి కృషి చేసిన తన చిత్తశుద్ధి నిరూపించుకో వాలని సూచించారు. కాంగ్రెస్‌ నేత శామ్‌సన్‌ రాజు తన స్థాయికి మించి మాట్లాడుతున్నారని, ఇప్పటికైనా అదుపులో ఉండాలని లేకుంటే తగిన బుద్ధి చెబుతామని బీజేపీ రెండో వార్డు అధ్యక్షుడు అశోక్‌ కుమార్‌ హెచ్చరించారు.

దశలవారీగా అభివృద్ధి పనులు



ఎమ్మెల్యే శ్రీగణేశ్‌ను సన్మానిస్తున్న రెండో వార్డు నాయకులు

రసూల్‌పురా: కంటోన్మెంట్‌ బోర్డు పరిధిలో దశలవారీగా అభివృ ద్ధి పనులు చేపడతామని కంటోన్మెంట్‌ ఎమ్మెల్యే శ్రీగణేశ్‌ పేర్కొ న్నారు. బోర్డు పరిధిలో రూ. 303.62 కోట్లతో సీవరేజ్‌ ఆధునీక రణ, ప్రధాన నాలాల అభివృద్ధికి సీఎం రేవంత్‌ రెడ్డి, ఎమ్మెల్యే కృషితో నిధులు విడుదల కావడంతో రెండో వార్డు కాంగ్రెస్‌ నాయకులు ఎమ్మెల్యేను ఆదివారం కలిసి కృతజ్ఞతలు తెలిపి సన్మానించారు. ఈ సందర్భంగా వారు వార్డులో నెలకొన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లగా, నిధులు కేటాయించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీచ్చారు. కార్యక్ర మంలో స్థానిక నేతలు నరేశ్‌, ఆంజనేయులు, శ్రీనివాస్‌, బాలు, రఫీక్‌, శంకర్‌, మూర్తి, సాగర్‌, సూర్య నిస్సార్‌ ఆహ్మద్‌, రషీద్‌ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్‌ చెక్కుల పంపిణీ

చిక్కడపల్లి: గాంధీనగర్‌ డివిజన్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో ఆదివారం సాయంత్రం ఎమ్మెల్యే ముఠాగోపాల్‌ సీఎం ఆర్‌ఎఫ్‌ చెక్కులను పంపిణీ చేశారు. డివిజన్‌కు చెందిన ఏడుగురు లబ్ధిదారులకు ఆయన చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమం లో బీఆర్‌ఎస్‌ నేతలు రాకేశ్‌కుమార్‌, శంకర్‌ముదిరాజ్‌, ప్రభాకర్‌, సత్యనారాయణ, శ్రీనివాస్‌గుప్తా, మురళీ, శేఖర్‌, ఎస్టీ ప్రేమ్‌, సం తోష్‌ తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్‌

చర్చిలో మొదటి కమ్యూనియన్‌ కార్యక్రమం



కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీగణేశ్‌

రసూల్‌పురా: తిరుమలగిరి హోలీ ఫ్యామిలీ చర్చిలో ఆదివారం మొదటి కమ్యూనియన్‌ కార్యక్రమం నిర్వహించారు. శ్రీగణేశ్‌ ముఖ్య అతిథిగా హాజరై 60 మంది పిల్లలు, పెద్దలకు దైవప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్యాథలిక్‌ ఏడు మత కర్మల్లో భాగంగా బాప్టిజం పొందిన పిల్లలకు పదేళ్ల వయస్సులో ఉన్నప్పుడు ఓ ప్రక్రియ జర పడంతో పాటు సర్టిఫికెట్‌ ఇస్తారన్నారు. కార్యక్ర మంలో హిస్‌ ఎమినెన్స్‌ రెవరెండ్‌ కార్డినల్‌ పూల అంథోని, పారిస్‌ చర్చి ఇన్‌చార్జి ఫాదర్‌ కోమా రెడ్డి మార్రెడ్డి, క్యాథలిక్‌ అసోసియేషన్‌ హైదరా బాద్‌ అధ్యక్షుడు జాన్‌ బాస్కో, కంటోన్మెంట్‌ మైనార్టీ సెల్‌ చైర్మన్‌ సామ్సంగ్‌ సూర్యకాంత్‌, ఆంథోని జోసఫ్‌, రేమాండ్‌ హర్యార్డ్‌ తదితరులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదం



ఆలయంలో సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న ముషీరాబాద్‌ ఇన్‌స్పెక్టర్‌ రాంబాబు

ముషీరాబాద్‌: నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడుతాయని ముషీరాబాద్‌ ఇన్‌స్పెక్టర్‌ రాంబాబు అన్నారు. శనివారం భోలక్‌పూర్‌ డివిజన్‌లోని బాకారం లోని ప్రసిద్ధిగాంచిన భ్రమ్మరాంబ మల్లికార్జున స్వామి (మల్లన్న) ఆలయ మేనేజింగ్‌ ట్రస్టీ నల్లవెల్లి అంజిరెడ్డి ఆధ్వర్యంలో రూ.45వేలతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. వాటిని సీఐ రాంబాబు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఒక్కో సీసీ కెమెరా వంద పోలీసులతో సమానమని అన్నారు. అసాంఘిక, నేరాల నియంత్రణకు ఎంతగానో దోహద పడు తాయని అన్నారు. ఆలయాలు, మసీదులు, చర్చీల నిర్వా హకులు సామాజిక బాధ్యతతో తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.

◆ చిన్నచిన్న ఆలయాల వద్ద కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు స్వచ్ఛందంగా ప్రతి ఒక్కరూ ముందుకు రావాల న్నారు. నగర పోలీస్‌ కమిషనర్‌ ఆదేశాల మేరకు అన్ని మతాల వారితో పీస్‌ కమిటీ సమావే శాలు నిర్వహిస్తూ శాంతియుత వాతావరణానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ మేనేజింగ్‌ ట్రస్టీ నల్లవెల్లి అంజిరెడ్డి, అతిథులను ఘనంగా సన్మానించారు.

◆ అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముషీరాబాద్‌ డీఐ నదీంహుస్సేన్‌, డీఎస్‌ఐ చలపతిరెడ్డి, ఎస్సై ప్రసాద్‌రెడ్డి, ఆలయ కమిటీ మాజీ చైర్మన్‌ ఊర్మిల అంజిరెడ్డి, నాయకులు బిజ్జి కనకేష్‌కు మార్‌, మహ్మద్‌ ఆలీ, మల్లికార్జున్‌రెడ్డి, రామకృ ష్ణారెడ్డి, వైబీ రాజు, యాదగిరి, అనిల్‌చారి, సురేష్‌కుమార్‌ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి




రోగులను పరిక్షిస్తున్న వెద్యులు అజయ్‌, జానకీ

చిక్కడపల్లి: ఉచిత వైద్య శిబిరాలను సద్విని యోగం చేసుకోవాలని వస్క్యులర్‌ సర్జన్‌ అండ్‌ డయాబెటిక్‌ స్పెషలిస్టట్‌ డాక్టర్‌ అజయ్‌ మోసూరు కోరారు. ఆదివారం డివిజన్‌లోని జవహర్‌నగర్‌ ఎస్‌ఆర్టీ క్వార్టర్స్‌లో కేఎం క్లినిక్‌ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిం చారు. కాళ్ల వెనుక భాగంలో ఉబ్బిన రక్తనాళా లను (వెరికోస్‌ వెయిన్స్‌)ను నిర్లక్ష్యం చేయవ ద్దన్నారు. వైద్య శిబిరంలో సుమారు 150 మం దికి వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్‌ కేఎల్‌ జానకీ పాల్గొన్నారు.

'కాంగ్రెస్‌ది ప్రజా ప్రభుత్వం కాదు..

అణచివేసే ప్రభుత్వం'



సమావేశంలో మాట్లాడుతున్న రాంబాబు నాయక్‌

పంజగుట్ట: రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం కాదు ప్రజలు, అణగారిన వర్గాలను అణచివేసే ప్రభుత్వం నడుస్తుందని సేవాలాల్‌ సేన రాష్ట్ర అధ్యక్షులు ఆంగోత్‌ రాంబాబు నాయక్‌ ఆరోపిం చారు. వికారాబాద్‌ జిల్లా, లగచర్ల ఫార్మ బాధితులు అమాయక గిరిజనులను అరెస్టు చేసి ఒక్కొక్కరిపై ఏడు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి వారిని చిత్రహింసలు పెట్టడం సరికాద న్నారు. గిరిజనుల ఓట్లతో గెలిచిన రేవంత్‌ ప్రభుత్వం గిరిజనులను అణచివేసేందుకు యతి స్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన హెచ్చరించారు. ఆదివారం సోమాజి గూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పాలన, ఆలోచనా విధానాలు పిచ్చోడి చేతికి రాయి ఇచ్చినట్లుగా ఉందన్నారు. అభివృద్ధికి ఎవ్వరూ అడ్డుకాదని, కానీ అమాయక గిరిజను లను అణచివేసి, వారిపై థర్డ్‌డిగ్రీ ప్రయోగించి అభివృద్ధి చేస్తామనడం దారుణమన్నారు. వెం టనే ఫార్మ ఏర్పాటుకు 1400 ఎకరాల లంబా డీల భూసేకరణ ఆపాలని, రైతులపై పెట్టిన కేసులు వెంటనే ఉపసంహరించుకొని వారిని విడుదల చేయాలని డిమాండ్‌ చేశారు. లగచర్ల బాధితులకు న్యాయం జరిగేవరకు సేవాలాల్‌ సేన వారికి అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఇదే విషయమై గాంధీభవన్‌లో సోమవారం కాం గ్రెస్‌ పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి దీపాదాస్‌ మున్షీ, టీపీ సీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌ గౌడ్‌లకు వినతి పత్రం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ సమావేశం లో రాష్ట్ర ఉపాధ్యక్షులు రవినాయక్‌, రవి రాథోడ్‌, సునీత, బానోత్‌ రవీందర్‌ నాయక్‌, ఆంగోతు మోతిలాల్‌ నాయక్‌, రఘు పాల్గొన్నారు.

ఎర్రగడ్డ రైతుబజార్‌లో కూరగాయల ధరలు

సనత్‌నగర్‌: టమాటా రూ.25, నల్లవంకాయ 55, పొడుగు వంకాయ35, బెండకాయ40, పచ్చి మిర్చి 35, బజ్జీమిర్చి 53, క్యాప్సికం 65, పచ్చకా కర23, పందిరి బీర 38, క్యాబేజీ 28, క్యారెట్‌ 65, దొండ 23, గుండుబీన్స్‌ 50, గింజ చిక్కుడు 65, గోకరకాయ28, కీర17, దోసకాయ 35, బీట్‌రూట్‌ 55, ఉల్లిగడ్డ40,ఆలుగడ్డ38, చామగడ్డ37, మొరం గడ్డ 23, కందగడ్డ 55, సొరకాయ 15, పొట్లకాయ 20, అరటికాయ 9, మునగకాయ 4–5, ముల్లంగి 5–6. ఈ ధరలు సోమవారం ఉదయం 9 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



రాంగోపాల్‌పేట్‌: ఫుట్‌పా త్‌పై గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని మహంకాళి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వారు తెలి పిన వివరాల ప్రకారం.. ఎంజీరోడ్డులోని కృష్ణా టైర్స్‌ షాపు ఎదుట గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం ఉందని సమాచారం మేరకు పోలీ సులు వెళ్లి స్వాధీనం చేసుకున్నారు. మృతుడి వయస్సు 48 నుంచి 50 ఏళ్ల వరకు ఉంటుందని తెలిపారు. ఎడమ కంటి కింద పుట్టు మచ్చ ఉం దని సంబంధీకులు ఎవరైనా ఉంటే మహంకాళి పోలీస్‌ స్టేషన్‌ నంబర్లు 040–278535711, 8712661253 నంబర్లను సంప్రదించాలని సూచించారు. మృతదేహాన్ని గుర్తింపు కోసం గాంధీ మార్చురీలో భద్రపరిచారు.

యువకుడి మృతి

బంజారాహిల్స్‌: అనుమానా స్పదస్థితిలో ఓ యువకుడు మృతి చెందిన ఘటన జూబ్లీ హిల్స్‌ పోలీస్‌స్టేషన్‌ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే... నంద్యాల సమీపం లోని నందికొట్కూరుకు చెం దిన మంగలి సురేష్‌బాబు (30) కొంతకాలంగా శ్రీకృష్ణా నగర్‌లోని స్టైల్‌ హెయిర్‌ కటిం గ్‌ సెలూన్‌లో పనిచేసేవాడు. ఇటీవల తన స్వగ్రామానికి వెళ్లి తిరిగి శనివారం సాయం త్రం వచ్చాడు. హెయిర్‌ కటిం గ్‌ సెలూన్‌ యజమాని ప్రభాక ర్‌తో మళ్లీ ఇక్కడే పని చేస్తానని చెప్పి శనివారం రాత్రి సెలూన్‌లోనే పడుకు న్నాడు. ఆదివారం ఉదయం ప్రభాకర్‌ సెలూన్‌కు వచ్చి తలుపు తట్టగా షట్టర్‌ తెరవ లేదు. ఎంతకూ తెరవకపో యేసరికి చుట్టుపక్కల వారి సహాయంతో షట్టర్‌ను తెర వగా సెలూన్‌లో సురేష్‌బాబు ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపిం చాడు. వెంటనే ప్రభాకర్‌ పోలీ సులకు సమాచారం ఇచ్చాడు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే మద్యానికి బానిసైన సురేష్‌ బాబు భార్య, ముగ్గురు పిల్ల లను వదిలేసి హైదరాబాద్‌లో ఉంటున్నట్లుగా పోలీసులు గుర్తించారు.

బ్రాహ్మణ ఉద్యోగుల కార్తీక వన మహోత్సవం



కార్తీక వన మహోత్సవంలో కుటుంబ సభ్యులు

పద్మారావునగర్‌: కొతాకామకోటి కల్యాణ మం డపం ఆవరణలో బ్రాహ్మణ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కార్తీక వన మహోత్సవం కార్యక్రమం ఆదివారం వైభవంగా జరిగింది. ఉదయం శివుడికి రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించారు. పొనంగి బాల భాస్కర్‌ ప్రార్థనా గీతంతో ప్రారంభం కాగా సం స్థ ఉపాధ్యక్షుడు శ్రీ సాయి ప్రసాద్‌ వారికి స్వాగతం పలికారు. సంస్థ సీనియర్‌ సభ్యుడు ఎస్‌వీ సుబ్రమణ్యం ముఖ్య అతిథిగా హాజ రయ్యారు. ఈ సందర్భంగా పలువురిని సత్కరిం చారు. అనంతరం ఆవరణలోని ఉసిరిచెట్టు కింద కార్తీక వన భోజనాలు చేశారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు మధుసూదనరావు, రాం దాస్‌, లక్ష్మీప్రసాద్‌, మనోహర్‌, కవిరాజ్‌, నిర్మల్‌కుమార్‌, శర్మ, మణిబాబు, ప్రసాద్‌, అరుణ, అనంత పద్మనాభం, బ్రాహ్మణ ఉద్యోగుల కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కళాకారులకు సత్కారం



చిక్కడపల్లి: సాంస్కృతిక సేవా సంస్థ విజయ మాధవి అకాడమీ ఆధ్వర్యం లో కార్తీకమాస నృత్యోత్సవం ఆది వారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారులను అభి నందించి సత్కరించారు. ఈ కార్యక్ర మంలో నాట్యకళ మయూరి డా. ఆర్‌.ప్రసన్న రాణి, సినీనటి రాగిణి, ప్రముఖులు అను ప్రసాద్‌, ఇంద్రసేన, కృష్ణవేణి, విజయమాధవి, కిషోర్‌, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బిర్సా ముండా పోరాటం చిరస్మరణీయం



నివాళులర్పిస్తున్న దీపక్‌రెడ్డి, కుమార్‌ పవార్‌

రహమత్‌నగర్‌ (బోరబండ): బ్రిటీష్‌ పాలకుల అరాచాలకు వ్యతిరేకంగా బిర్సా ముండా పోరా డిన తీరు చిరస్మరణీయమని బీజేపీ జూబ్లీహిల్స్‌ నియోజకవర్గం నాయకుడు లంకల దీపక్‌రెడ్డి కొనియాడారు. బోరబండ డివిజన్‌లో బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి వాంకు డోతు కుమార్‌పవార్‌ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన బిర్సా ముండా జయంతి వేడుకల్లో దీపక్‌రెడ్డి పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటీష్‌ పాల కుల ప్రజావ్యతిరేక పాలనను ఎండగడుతూ ఆది వాసీలను ఏకం చేసి జంగ్‌ సైరన్‌ మోగించాడని కొనియాడారు. ఆదివాసీలు బిర్సా ముండాను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్య క్రమంలో డివిజన్‌ బీజేపీ అధ్యక్షుడు కొత్త వెం కటేశ్‌, షర్మిలాజాదవ్‌, అనంతలక్ష్మీ, గణేష్‌రెడ్డి, తంగలపెల్లి లక్ష్మణ్‌ , కృష్ణమోహన్‌, శరణ్‌రెడ్డి, నాగేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం




చటారి దశరథ్‌, ఓయూ

ఉస్మానియా యూనివర్సిటీ: రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నదని, ఇం దుకు ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రిని నియ మించకపోవడమే నిదర్శమని బీఆర్‌ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి చటారి దశరథ్‌ ఆదివారం ఓ ప్రకట నలో పేర్కొన్నారు. బాసర ట్రిపుల్‌ ఐటీ విద్యా ర్థుల గోస, రూ.7 వేల కోట్ల పెండింగ్‌ స్కాలర్‌షి ప్‌లు, గురుకుల విద్యార్థుల సమస్యలు, వర్సి టీల్లో ఖాళీల భర్తీ తదితర సమస్యల పరిష్కారం కోసం త్వరలో పోరాటాలు చేయను న్నట్లు తెలిపారు. సీఎం రేవం త్‌ రెడ్డికి ఢిల్లీ టూర్లు, హైడ్రా, మూసీ నది, ఇతర రాష్ట్రాల ఎన్నికల ప్రచారంపై ఉన్న శ్రద్ధ విద్యా రంగంపై లేదని విమర్శించారు. తక్షణమే విద్యా శాఖమంత్రిని నియమించాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.

కేసీఆర్‌, కేటీఆర్‌ను అరెస్ట్‌ చేసేందుకు కుట్ర

బీఆర్‌ఎస్‌ యువ నేత ముఠా జైసింహ



ముషీరాబాద్‌: ప్రజా సమస్యల పరిష్కారం, ఇచ్చిన హామీలను నేరవేర్చాలని కాంగ్రెస్‌ ప్రభు త్వంపై పోరాటం చేస్తున్న మాజీ సీఎం కేసీఆర్‌, బీఆర్‌ఎస్‌ వర్కింగ్‌ ప్రెసిడెంట్‌ కేటీఆర్‌లను అరెస్టు చేసేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తోందని బీఆర్‌ఎస్‌ యువ నేత ముఠా జైసింహ అన్నారు. ఆదివారం ముషీరాబాద్‌ డివిజన్‌లోని శివా లయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్‌, కేటీఆ ర్‌లతో ప్రజాభిమానం రోజురోజుకు పెరిగిపో తుండటంతో తట్టుకోలేకపోతున్నారని ఆరోపిం చారు. రాజకీయంగా దెబ్బతీసేందుకు తప్పుడు కేసులు బనాయించి జైలుకు పంపించేందుకు కుట్ర జరుగుతోందన్నారు.

◆ పేదల భూములను లాక్కుని సీఎం రేవంత్‌ రెడ్డి అల్లుడికి సంబంధించిన ఫార్మాసిటీకి అప్ప గించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. దీనిని అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్న బీఆర్‌ఎస్‌ నేతలపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్‌ నాయ కుల తాటాకు చప్పుళ్లకు బీఆర్‌ఎస్‌ నేతలు భయ పడరని అన్నారు. ఈ సమావేశంలో బీఆర్‌ఎస్‌ నేతలు శ్రీనివాస్‌రావు, శ్రీధర్‌రెడ్డి, రాకేష్‌కు మార్‌, వల్లాల శ్యామ్‌యాదవ్‌, అరుణ్‌కుమార్‌, దీన్‌దయాల్‌రెడ్డి, శ్రీధరాచారి, వీరేష్‌, ఎయిర్‌ టెల్‌ రాజు, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.